విడిపత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ | ఏప్రిలు 23 వ తేది 1936 గురువారము | అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౦ | త్రూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౭౫

భారతశౌర్య ప్రపోషక ప్రతాప నేట్ గారి భూరి విరాళము

శాస్త్రీయ విద్యాలయ విధానము

అనువాదకులు: సురవరం ప్రతాపరెడ్డి రామకృష్ణారావు.

[illegible]

"India of to day" [illegible]

[illegible]

"1914-18 ప్రపంచ మహా సంగ్రామమైన తర్వాత మనకు తెలియవచ్చిన సూత్రమేమనగా — ఇక ముందు యుద్ధములు కత్తులతోను, తుపాకులతోను, ఫిరంగులతోను మాత్రమే జరుగునని ఎంచుట కల్ల. ధాన్యములు, మారకము, నూనెలు, క్రొవ్వులు, యినుము, నికెలు, కాపరు, ప్రత్తి, రబ్బరు లాటివి మున్నగు వాటి ఒత్తిడి చేయుట (Pressures) [వాటిని నేను (Sactions) — ప్రతిబంధకము అనుచున్నాను] పోరాటములు సాగును.

ఎంత సైన్యము, ఎన్ని తుపాకులు సిద్ధము చేసికొన్నను [illegible] (Stronger charcter) [illegible] (Stouter heart) [illegible]

[illegible]

నిజాం రాష్ట్ర క్షేమయాత్ర

ఎదంబర శాస్త్రి కవిత

(సంఘాభివృద్ధి:శాస్త్రిగుప్తుడు)

జాబు నం॥ ౭

౯—౩—౩౩

చి॥ చిదంబరునికి, ఆ॥ అ॥ నీవు రాసిన జాబు చేరింది. ఇక్కడ అందరమూ క్షేమంగా వున్నాము. చి॥ ల॥ మొన్నటిదినం పెండ్లి పండుగకని తల్లిగారి యింటికి వెళ్లింది. అమ్మగారు క్షేమంగావున్నారు. యీదినం నీపేర ౧౫/౦ మనిఆర్డరు చేశాను. సైకంతో చాలా యిబ్బందిగావుంది. అక్కడ ఏదోత్వరగా ప్రయత్నం చేసుకోవల్సింది నీవు అక్కడి వివరాలు విపులంగారాస్తూ వున్నందుకు చాలా సంతోషించాను. ఇక్కడప్రకారం ప్రతివారం వ్రాస్తూవుండేది, ఇంతే ఆ॥ అ॥

జాబు నం॥ ౮

హైదరాబాదు, ౯—౮—౩౩

బ్రహ్మశ్రీ అన్నయ్యగారి పాదములసన్నిధికి:—

ఆ॥ నమస్కారాలు. ఉ॥ కు॥ నా॥ నేను మొన్న వ్రాసిన జాబుచేరివుంటుంది. సైకం చాలా తొందరగాపంపించేది. ఇక్కడ దక్కన్లో అయ్యగారుపకోటు లో భోజనం బిల్లు పెరిగిపోతోంది. ఈసంగతి అరవసాంబార్, రసం హోటల్, కోలింబో. పోలుసెనగనెయ్యి, తెరపడేలో మిగిలిపోయి పాసిపోయిన పెరుగుపచ్చడి యివన్నీతిని అజీర్ణవ్యాధిప్రారంభమైంది. ఇప్పుడు డాక్టర్ల సేవప్రారంభమైంది ఈరాజ్యంలో మన ఆంధ్రడాక్టర్లుకూడా అరుదైపోయ్యారు నిజంగాచూస్తే ఉన్న డాక్టర్లలో సగంమంది మనఆంధ్రులై వుండవలసింది. మొత్తం అంత ఆంధ్రడాక్టర్లుఅయినా లేనట్లుగా వుంది కాని ఇక్కడి రెడ్డి వెలమ గోలకొండ [ప్యారపాత] వారలు తలచుకుంటే ఎందరో డాక్టర్లను తయారుచేయగలుగుతారు. కాని వారికి మనవారంటే అభిమానం లేదు.

ఈహైదరాబాదునగరంలో ముగ్గురు నలుగురు నాయుడు డాక్టర్లున్ను ఒకరెడ్డిడాక్టరున్ను ఉన్నారు యింకా ౭—౮ డాక్టర్లున్నట్లు కనబడుతుంది నాయుడు డాక్టర్లలో పదారు అపారంగా చార్జిచేస్తారు పట్టుకుంటే పది వేయి పదిహేనువాయిలు అనేవారు. ఇంకొక నాయుడుగారికి కొంచము పెద్దదర్జాలో నే పోకట్లు ప్రారంభమైనవి. రెడ్డికూడా ఇటాలియన్, సీనియర్ పేరుమోస్తరగా పెట్టినన్నారు. వీరిని ఆంధ్రులని గుర్తించేది కష్టంగా వుంది. ఇహమిగిలినవారొకాక "ఆస్పత్రి రీటా" ఆంధ్రులంగాకనబడుతారు. నా దీనస్థితికి నిన్నటిదినము కడుపునొప్పికిగాను వందుకోరకై వెళ్లివుంటిని. సాయంకాలము ౫ గంటలకే నేను వారియింటి వరాండాలో కూలబడ్డాను. కూర్చున్నానో లేదో పక్కటాంగానుండి కొందరల్లరిమనిషి దిగివచ్చినాడు. కంటుద్దాలు, తెల్లనినూటు, నెల్లిన హాటు. ఆహాటు తోలు పట్టీని కొంతుకు తగిలించాడు గడ్డంమీసం నీటుగా క్షౌరం చేయించుకొన్నాడు, తెల్లని పలువరుస, బంగారువాన్ని వంచేసి వరండాలోకివచ్చి, నన్నుచూచి,యెవరుమీరు. అన్నాడు "నేనండీ! డాక్టరు రామస్వామి నాయుడుగారికోసం వచ్చాను" "ఏమి కావాలండీమీకు" అన్నారు అంతట్లో అదృష్టవశాత్తు మొన్న బూస్టలవారితో జరిగినసంభాషణ జ్ఞాపకంవచ్చి వీరే డాక్టరుగారేమో మొన్నటివలె అవక తవకమాట్లాడితే కొంపతీసి "అమకొని— నాకు కడుపునొప్పి మందుకావలెనండీ" అన్నాను. నక ఈరోజంతా కష్టాను అని ఆయన లోనికిపోయి రెండు నిమిషాల్లో వచ్చారు. కాని నాస్యాటుషాపే గాంధీటోపీ నెత్తికెక్కింది. జాప్య వివరాలతోపాటు నా స్వీయచరిత్రకూడా అడగకుండా విచారించిన మానవులు వీరొక్కరే నా చరిత్ర, టూకీగా, చెప్పుతున్నాను "అయ్యో' పాపం. ఈ డిగ్రీలు కొంప తీస్తున్నవి. గ్రాజుయేట్లంతా నాశనమై పోతున్నారు." (ఇంతట్లో ఆయన పెద్దకొడుకు కుర్చీటోపితో హాజరైనాడు) "ఒరే! యిట్లారా! నీవాటోపీకెట్ట కొనవద్దని యెన్ని మార్లు చెప్పలేదు" "ఎందుకు నాన్న ఇది నాకు బాగుంది" అని ఆఅబ్బాయి కుర్చీటోపీని చేతులో పట్టుకొని చూపించాడు "ఛీ! బుద్ధిలేదు నాకుసరిపడదు తీసివేయ్ పో" అని అంటూ వుండగానే ఒక మందం స్త్రీ యింట్లోనుండి బయటికివచ్చింది. పక్కా ఆంధ్ర స్త్రీ వలెనే నిండుగా కుంకుంబొట్టు బంగారంగా ప్రాతముత్తైదువవలె పెట్టివుంది "ఏమండీ' దేహాంజనం కేసులో నాయుడూ యింతలో వుండేమునా, మదరాసుకు జాబురాశారా" అన్నది. ఆమె డాక్టరుగారి భార్య అని మాటల సందర్భములో గ్రహించుకున్నాను. దేహాంజనం పేరు యెత్తేసరికి వారిద్దరూ ఏమౌరింది. నా చక్రతిరిగి తమలెక్కను నిల్పిలాలా యిట్లా సెలవిచ్చారు. "మా చిన్నాన్న నేనుజర్మనీ గ్రంథాలు, యింగ్లీషు స్క్రిప్టు ప్రిస్క్రిప్షన్లు ఆయుర్వేద గ్రంథములు పరిశోధించి కొన్ని మందులు తయారు చేశాను. నా దేహాంజనం అన్ని అంజనాల వంటిది కాదు. అది కనుపులోకి తీసుకోవచ్చును, తలనొప్పులకు పనికివచ్చును, పంటినొప్పులకు పనికివచ్చును. పిల్లలజాబ్బులకని "శిశురక్షక్" అనేమందు కనిపెట్టినాను. మొన్ననే మద్రాసునుండి చాలాఆర్డరులు వచ్చినవి. మరిన్ని దేవదత్త, నేత్రరక్షక్, చర్మరక్షక్ కనిపెట్టినాను. నాభార్యపేరట యీమందులన్నీ రిజిస్టరు చేయించినాను. ముందు నాభర్తకు మంచిజీవనాధారం కల్పించాను. ఈ మందులరహస్యం నాభార్యకు నాకుతప్ప యెవ్వరికీ తెలియదు."

"కొంపౌండర్' ఈమాన వచ్చి నాలా నవ్వింది. వీరికి కొత్తయుం, సైకార్యం, సోడా, మెగ్నీషియా పౌడర్లుకలిపి ఒ పొట్లాలు కట్టియ్యి."

మళ్లీ నావంకతిరిగి—పాపం 'మీరు బీదవారుగావున్నారు మందుఖరీదుమాత్రం ఇచ్చివేయ్యండి. కన్సల్టేషన్ ఛార్జీలు తీసుకోను, మందు ధర ౧ అణాలు.. .... మరచాను. నాస్నేహితునికి సక్సెస్టిఫికెటు బ్యాటుకు కావలెనట. తమకష్టంవుంటే మళ్లీరెవ్వచ్చినప్పుడు తెలిపితే ఏర్పాటు చేస్తాను." అన్నారు. ఎట్లోఆవిధంగా వారివద్ద సెలవుతీసుకొని యింటికి వెళ్ళాను. మళ్లీ ముందు జాబులో వ్రాసుకొంటాను.

కాంగ్రెసు మహాసభ

ఇది ఏప్రిల్ ౧౨వతేది సాయం॥ ౬ గంటలనుండి రాత్రి ౯—౯½ గంటలవరకును, ౧౩వ తేదిసాయంత్రము ౬గంటలనుండి రాత్రి ౧౧గంటలవరకును జరిగెను ప్రతినిధులు, ప్రేక్షకులు చాలమంది ఉత్సాహముతో వచ్చిరి విషయనిర్ణయ సంఘమున ఆమోదించిన తీర్మానములన్నియు, ఒకటిదప్ప, సంపూర్ణముగా ఆమోదింపబడెను. నియమావళి సవరణ తీర్మానములో విషయనిర్ణయ సంఘమువారి ఆమోదమునకు వ్యతిరేకముగా కమలాదేవి ప్రొఫెసర్ రంగా ప్రవేశపెట్టిన సవరణ కాంగ్రెసు స్థాయీసంఘము ఎన్నికలలో ఉంచవలెనేగాని రద్దు చేయరాదను సవరణ ఆమోదింపబడెను; తక్కిన తీర్మానములన్నిటియందును ప్రొఫెసర్ కోర్టుకాలేజీ సంఘమువారే జయమందెను.



గ్రామ సమాచారములు

నిజాం ఆంధ్రోద్యమ ప్రచారము

పాలమాకులలో

ఇదిమహారాజాబహాదర్ కిషన్‌ప్రసాదుగారి జాగీరులోని గ్రామం గృహసంఖ్య 300.

పారిశుద్ధ్యము

ప్రజల కెంతమాత్రము శ్రద్ధలేదు వీధులన్నియు అచటచట పెంటప్రోగులు.

పాఠశాల

స్థైటువారు నడుపుచున్న బోర్డుబాలుర ప్రాథమిక పాఠశాల. ఒక ఉపాధ్యాయుడు, ౬౦ మంది విద్యార్థులు. బాలికల పాఠశాలలేదు పాఠశాల గోడలు నిజాం ప్రభు పటముచే, మహారాజా బహాదరుగారి పటముచే నీతివాక్యములచే అలంకరింపబడియున్నవి బోధనా విషయమున ఉపాధ్యాయులవారి శ్రద్ధ కడుప్రశంసనీయము.

ప్రబోధము

రాజభక్తి, ఐకమత్యము స్త్రీవిద్య ఆరోగ్యము, మద్యపానము మొదలగు విషయములను మాజిక్ లాంతరు ద్వారా బోధింపబడినది

నీటిసౌకర్యము

మంచినీటి బావులు గ్రామము వెలుపలనుండుటచే ప్రజలకు చాలా కష్టముగనున్నది. రైతులేమి కార్మికులేమి, అర్థికలేమిచే బాధ లనుభవించు చున్నారని చెప్పవచ్చును

అమీరుపేట

సింహముగారి జాగీరులోనిది. పరిగె తాలూకాలోచేరినది. గృహసంఖ్య ౨౦౦, జనసంఖ్య ౨౦౦౦.

రెండుజాతులవారు పారిశుద్ధ్య విషయమున శ్రద్ధవహించుచున్నట్లు కన్పించినది.

ఒక బాలుర పాఠశాల (ప్రాథమిక విద్యా సంపూర్తి చెప్పనగును) కలదు. స్టైటువారు వారలకు ౮౦ ... దరట! విద్యావిధానము సంతృప్తిగా లేదని ప్రజ లనుకొనుచున్నారు.

హిందూ మహమ్మదీయులు చక్కని మైత్రి కలిగియున్నారని తెలిసినది. ప్రతిబుధవారము సంతజరుగును. పశువ్యాధి కొంచముగలదు జలోదరాదుల కొక్కొక్కరికి తప్పుటలేదట. రైతులు చాలా బాధపడుచున్నారట

ప్రబోధము

రాజభక్తి ఐకమత్యము, గ్రామసుధారణవల్ల నష్టము, స్త్రీవిద్యవలననగు లాభము ఇత్యాది విషయములు మాజిక్ లాంతరుద్వారా బోధించనయినది.

జగిత్యాలలో గంట స్తంభపు నిర్మాణము జరుగుట

మున్సిపల్ ... జరిగినది. (శ్రీ తహసీల్దారు వరంగలుమున్సిఫ్) ఇచ్చటికి వచ్చుచున్నారట. సిల్వరు జూబిలీ స్మరణార్థము గడియారపు గోపురము కట్టుచుండెను. దానికట్టుపని అగిపోయినది. కోరుట్ల-జగిత్యాల మోటారుబస్సులు రోజునకు రెండుసార్లు వచ్చుచుండును. కరీంనగరము నుండి జగిత్యాలకుపోవు మోటారుబస్సు ఒకసారి వచ్చుచున్నది. ప్రయాణీకులు చాలమంది యుంటారు. రెండుబస్సులు వచ్చుచుండిన బాగుగా నుండును. ఈబస్సులు తొమ్మిది పాయీలు కిరాయి తీసికొనుచున్నారు. తక్కిన బస్సులకు ... కిరాయిధర తక్కువగా నున్నది.

ఇండియా సైనిక అభ్యర్థులపోటి

కొందరికి ప్రత్యేకస్థానములు

గవర్నరుజనరల్ - ఇన్ - కౌన్సిలుగారి ఆజ్ఞానుసారము. సర్వీఅఫ్ ఇండియా రెండవక్లాసుకొరకు సైనిక అభ్యర్థులపోటిపరీక్ష ... ఆగస్టు ౧౯౩౭ రోజు కలకత్తా, బెంగుళూరు, డేరాడూనులలో ౨౬ మార్చి ౧౯౩౭ నాటి గజెట్ ఆఫ్ ఇండియాలో ప్రచురింపబడిన నియమముల ననుసరించి జరుగును పరీక్షలో పాల్గొనుటకు అనుమతిపొందిన విద్యార్థులకు ఏచోట, ఏవేళ వారు హాజరుకావలయునో తెలుపబడును పోటీపరీక్ష ఫలితములతర్వాత ౫ స్థలములపై నియామకము జరుగును. అందు మూడుస్థలములపై పోటీపరీక్షల ఫలితముల ననుసరించి నియమింపబడుదురు ఇక మిగిలినరెండు స్థానములు కరిసము ఒక ఆంగ్లోఇండియనుని ఒక ముసల్మానుని నియమించుటకు ప్రత్యేకింపబడినవి

ప్రావిన్సులకు లోకలు గవర్నమెంటు నార్త్-వెస్ట్-ఫ్రాంటియర్, మార్వాడ్ బెలూచిస్థానములేక అజమీరు, నికోబారుద్వీపము లకు చీఫుకమిషనరు-సంస్థానములలో ఏజంటు లేక పొలిటికల్ ఆఫీసరు (సర్కారుద్వారా) దరఖాస్తులు.

౧ మే ౧౯౩౭ వరకు నిరూపించబడిన ఫారములపై దరఖాస్తు ఇంకాకొన్ని అవసర పత్రములతోకూడా కలెక్టరు. డెప్యూటీకమిషనరు, పొలిటికల్ ఆఫీసరు. లేక ఏజంటుకు చేరకున్న అభ్యర్థిపరీక్షలో పాల్గొనుటకు అనుజ్ఞ యివ్వబడదు.

బీదబాలునకు ఉపనయనము జరిపించుట

(విలేఖరి)

ఇబ్రాహీంపట్నం. ౧౬-౪-౧౯౩౭.

నందిగనపర్తి అనేగ్రామంలో కొప్పోలుగ్రామకాపురస్తుడు ఓరుగంటిమల్లయ్య అనేకోమటిబాలుడు శ్రీకన్యకాపరమేశ్వరి ప్రచారకులు వారికి వంటచేయుచుండును. ఈబీదను ఈగ్రామంలోనేయున్నది. ఆబాలుడు ఉపనయనము చేయించవలెనని కులస్థులను ప్రార్థించెను. చందా ఏర్పాటు చేసుకోయిరి. శ్రీయుత కొండూరి పెదరంగయ్యశ్రేష్ఠిగారు, వయస్సునచిన్నవారు. చందాతో నిమిత్తంలేకుండా వారిస్వంతఖర్చులతో ఉపనయనమహోత్సవము అతిఘనముగ జరిపిరి. శ్రీయుత శ్రేష్ఠిగారు శ్రీఓంకారేశ్వర పుస్తకభాండాగారమునకు కోశాధ్యక్షులు.

నిర్మలలో వైశ్యసంఘము

(ఒకవిలేఖరి)

నిర్మల; ౧౧-౭-౪౬:—

నిర్మల ఆదిలాబాదు జిల్లాలోచేరిన తాలూకా గ్రామము. ఇచ్చట హిందూజనసంఖ్య ౯ వేలపైన ఉన్నది. మహమ్మదీయులసంఖ్య ౪ వేలపైబడి ఉన్నది. ఇందులో ౧ వేయిమంది వైశ్యులు. నిజాంరాష్ట్ర ప్రజల కేంద్రసంఘము వారి ప్రచారమువల్ల వైశ్యసంఘము ఏర్పడెను. ఇచ్చట చైత్ర ౭ మంగళవారము సాయంత్రము ౨౦ ఏండ్ల ఆబాలుడొకడు గతించెను. ఆవైశ్యబృందము జాలిపొంది అశవమునకు దహనాదిక్రియల గావించెను.

అప్పుకై స్త్రీయొక్క ఆత్మహత్య

నాందేడుజిల్లాలోని ... అను గ్రామములో ... రోజు ... బాయి అను స్త్రీ అకస్మాత్తుగా మాయమైనది. రెండురోజులకు ఒక బావిలో ఆమెపీనుగ తేలుచుండుట గ్రామజనులందరును జూచిరి. పంచనామాలో ఆత్మహత్యయని నిరూపింపబడి, ఆసుపత్రికి శవపరీక్షార్థము పంపబడెను.

ఆ స్త్రీ కొడుకు ఒకరోహిలా పఠానువద్ద అప్పుతీసికొనియుండెను పఠాను బాధకు తాళలేక అతడు పారిపోయెను అంత ఆపఠాను స్త్రీకడ ... అప్పు రాబట్టుకొనజూచెను. స్త్రీ ఈబాధ తప్పించుకొనలేక బావిలోపడెనని జనులనుకొనుచున్నారు.

ఆ న్యూ.

దక్షిణకాశీ, కొలనుపాక

నిజాంరాష్ట్రములోని నల్లగొండజిల్లా భువనగిరితాలూకాలోని పైక్షేత్రమందు కోటిలింగములు, సోమేశ్వరాలయము, అష్టాదశపురాణములు, కోటిబుగ్గయును పవిత్రగంగయు ప్రసిద్ధమైయున్నవి ప్రస్తుతము ఈదేవాలయములు మొదలగునవి పాతబడి శిథిలములైయుండుటచే దేవాలయముయొక్క జీర్ణోద్ధారణయు, చుట్టుప్రహరి, రథశాలయు మరమ్మతు చేయుట అత్యావశ్యకము. అందుకై తత్పురవాసులను కోరడమైనది ప్రముఖులగు రాజా శ్రీనివాస దివాన్‌బహద్దరుగారిని, రాజా లక్ష్మీ ... గారిని ప్రోత్సాహము చేయుటచే పైమాసములలో ... నొకజాబిని ... చేయించుటకు ... మొదలైనది.

ఇట్లు
... శాస్త్రి

చాలాను త్వరగా చేయవలెను

నగరములో జరుగు నేరములచాలాను త్వరగా చేయవలెనని నవాబ్ కోత్వాలుబహదరుగారు నగర ... ఉద్యోగస్థులకిచ్చియున్నారు

రాళ్లవాన

బీదరులోను, చుట్టుపక్కల గ్రామములలోను ౨౭-౬-౪౬ సాయంత్రము ౫ గంటలకును, ... గంటలకును రాళ్లవాన పడినది పైరులకు కొంత నష్టముకలిగించినది

ధర్మపురి జాతర

కరీంనగరము జిల్లాలోని ధర్మపురి పుణ్యక్షేత్రమున ప్రతిసంవత్సరము జాతర వైభవముగా జరుగుచుండును ఈసంవత్సరముకూడ జరిగినది. వేలకొలది యాత్రికులు వచ్చియుండిరి. వారికి ... నగరము నుండికూడ అనేకులు మోటారుబస్సులలో వచ్చియుండిరి ... వచ్చుపోవుట చాలకష్టమైనది. జాతరదినములలో ... ఒక్కొక్కనికి అరరూపాయచొప్పున ఇయ్యవలసివచ్చియుండెను కాని ఈసంవత్సరము రెండురూపాయలచొప్పున తీసికొనిరి. పారిశుద్ధ్యముకూడ బాగుగాలేదు

అఖిలభారత సైన్సు కాంగ్రెసు

ప్రభుత్వ ప్రకటన ... శాఖవారు మాకీక్రిందివిధముగా తెలుపుచున్నారు

కాబోవు ... సైన్సు కాంగ్రెసును ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ఆహ్వానించియున్నారు. కాంగ్రెసు జనవరి ౧౯౩౭ ప్రారంభింపబడి వరుసగా వారముదినాలు జరుగును. అందు శాస్త్రజ్ఞులకు విద్యార్థులకు సామాన్యజనులకు గూడా రుచించు కార్యక్రమ ముండును

కోయంబత్తూరు ఇంపీరియల్ షుగర్ ... ఎక్స్‌పర్టు [చెఱకు నిపుణుడు] లగు రాయబహదరు టి. ఎస్. వెంకటరత్నముగారు ఈ కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

భారతదేశములోని ప్రదేశములనుండి ౪౦౦ శాస్త్రవేత్తలు రాగలరు.

కార్వే జన్మదినము


సుల్తాన్‌బజారు ... ఉన్నతపాఠశాలలో మహిళా విద్యాభిమానులైన కార్వేపండితుల జన్మదినోత్సవము బాలికలచే మొన్నటిదినము గావింపబడెను



కేసరికుటీరం-మద్రాసు. ఏజంట్లు: ... జనరల్ స్టోర్సు, బెజవాడ.

స్థానిక వార్తలు

హైదరాబాదులో



గ్రామ పునర్నిర్మాణము

ప్రస్తుతము, నిజాం ప్రభుత్వమునకు, "గ్రామ పునర్నిర్మాణము" ఒక ముఖ్యసమస్యగైనది యనది కొన్నిదినములకుముందు పైసమస్యను గూర్చి సూచనలనొసంగుటకు ప్రభుత్వమువా [illegible] కేంద్రపీఠమును నియమించియుండిరి. ఇప్పుడది విచారణముగించి రాజ్యమంతటికొక కార్యక్రమము సిద్ధపరచినది. అద్దాని ననుసరించి ఒకకేంద్రపీఠము, కొన్ని జిల్లా తాలూకా సంఘము లవసరములు.

కేంద్రపీఠము

కేంద్రపీఠములో . . . . సభ్యులును, భూమ్యాదాయ, న్యాయ, పరిశ్రమ శాఖల కార్యదర్శులును, సుబేదారులును, ఇంకా కొన్నిశాఖల ఉన్నతోద్యోగులును సభ్యులుగా నుందురు.

జిల్లా తాలూకా సంఘములు

ఇక జిల్లాసంఘములలో స్థానిక ప్రముఖులు, పైశాఖల ప్రాతినిధ్యము వహించు ఉద్యోగులు ఎన్నుకొనబడెదరు. ప్రతి గ్రామములో కొన్ని కుటుంబములను ప్రత్యేకించి, గ్రామపునర్నిర్మాణ విషయమున మాట్లాడుటకు ప్రోత్సహింపబడును. ఈపద్ధతులన్నియు సహకార నియమముల ననుసరించియుండును.

ఈవిషయము దృక్పథమునందుంచుకొనియే "గ్రామ పునర్నిర్మాణ సహకారసంఘముల"ను గ్రామాధికారుల అధ్యక్షతన స్థాపింపవలెను. ఇక కార్యదర్శులు [illegible] వీరలనేకులు కలిసికొని చీటీలుగా నుందురు. వీరు [illegible] వారు గాన ఇతరులకన్న తృప్తికరముగా పనిసాగింతురనియు, గ్రామవాసులు వీరినుండి ప్రత్యక్షలాభముల పొందుదురనియు నమ్మవచ్చును. [illegible] పటణా చెరువు కేంద్రములో [illegible] గ్రామ పునర్నిర్మాణ శిక్షణ పొందియున్నారు. వీరు వెంటనే, క్రొత్త కేంద్రములు స్థాపింపబడుకాలమది ఇంకొక తర్ఫీగు చేయబడుదురు.

తాలూకా సంఘములు

క్రొత్త పద్ధతులపై సేద్యముచేయ ప్రోత్సహించుట, పశుపోషణలో శ్రద్ధ వహించుటకును, ఇతర గృహపరిశ్రమలకు అభివృద్ధి కలిగించుటకును తాలూకా సంఘములు పాటుపడును. అంతటితోగాక ఈసంఘములు క్రయవిక్రయములందును. అప్పులిచ్చుటను సాయపడును.

ఈఉద్యమములో అధికారుల ఒత్తిడిని తేని చేయుచుండగాను స్వచ్ఛంద సహకారము నే [illegible] గా నుంచబడినది.

ఇందు ఇంకొక విశేషమేమన, ఈఉద్యమము నగిరి [illegible] అభివృద్ధులలోను, స్థానిక పరిపాలన, విద్య, [illegible] మొదలగువాని వ్యాపకములలోను [illegible] ఈసంఘములు ఇట్లు కేంద్రపీఠము స్థానికశాఖలలో సాయపడును, అనుభవముగల వార్తలను తెలుపుచు ఉన్నయెడల సక్రమముగా నడిపించుచుండును.

ఇక తాలూకా సంఘములు కార్యనిర్వాహక సంస్థలుగా నుండును, పై సంఘము సభ్యులైనవారు లయినవన్ని పనులు గ్రామముల దర్శించెదరు.

ఇది కొన్నిస్థలములలో ఇదివరకే కార్యరూపము దాల్చినది. పూర్తి రాజ్యములో పైనియమముల ననుసరించి ఉద్యమము సాగించుటకు ఆలోచింపబడుచున్నది.

వైశ్య వితంతు వివాహము

సికింద్రాబాదు ౧౯౦-౮-౫౬ వ తేది ఖారువాను సం॥ వైత్ర బ॥ ౫ లక్ష్మీవారము సాయంకాలము ౧౦.౩-౩౦ లకు సికింద్రాబాదు బన్సీలాలు పేటయందు శింగారము దామోదరగుప్తగారి గృహమందు ఒచ్చు రామచంద్రయ్య (గౌరవ కార్యదర్శి, వైశ్య సేవాసమితి) గారి యాధిపత్యమున మహా వైభవముగా వివాహము జరిగెను. వివాహమునకు, విందునకు ౩౦౦ వందల వైశ్య, వైశ్యేతర ప్రముఖులు పాల్గొనిరి. వివాహసందర్భమును జూచుట, అంగముతో మంగళియాయనగారును, మిస్టరు. మణిలాల్ మోడి, హిందూమి తమండలి గౌరవ కార్యదర్శిగారును, డి. రామారావుగారు, శ్రీయుత నర్సారెడ్డి, ఎమ్. ఎ. ఒవారసు, గారును శ్రీయుత ముందిగల్ల భోగయ్య శ్రేష్ఠిగారును తదితర ప్రముఖులును వితంతువివాహములు ప్రశస్తమైనవనియు, ప్రస్తుత కాలమున కనుకూలమనియు వాగిడి నూతన వధూవరుల శ్రేయోవంతులగుటకు నాశీర్వదించిన పిమ్మట విందునకు పోయిరి.

మాల్గుజారి కార్యదర్శి

వీరు ఎండకాలము గడపుటకుగాను ఖుర్దుకు నెల పూర్తియై, వెంటనే ఊటకమండలము నకు వెళ్ళెదరట.

వైద్య కళాశాల విద్యార్థులు

వీరు కాలేజలోను, వైద్యశాలలోను తొడగుకొనవలసిన ఒట్టలు ఇట్లుండవలెయునని విధింపబడినది

ఎండకాలములో,— తెల్లనికోటు, తెల్ల కమీజు, టైతోసహా తెల్లని పట్లోను

చలికాలములో:— గట్టి నీలవర్ణపు కోటు, తెల్లనికమీజు, తెల్లనిపట్లోను టై.

[ఇట్లని దళసున్యాసు వ్రాయుచున్నది. వర్షకాలపు ఒట్టలు మాత్రము వివరింపబడలేదు].

క్రొత్త నోట్లు

సదరు మహాసభవారి ఒక గొప్ప లేఖవలన ప్రభుత్వమువారు ౧౦రూ. క్రొత్తనోట్లు సిద్ధపరచినారనియు, అవి Loy అను అక్షరముల సంఖ్యతో ప్రారంభింపబడినవనియు, నోట్లమీద జాగ్రత్తగా పరిశీలింపవలెయునవియు ప్రభుత్వ కోశాధిపతులకు హెచ్చరిక చేసినట్లు తెలియుచున్నది

విద్యావిషయిక పర్యటనము

ఉస్మానియా విశ్వవిద్యాలయ [illegible] కాలేజీ [illegible] మీలనుండి ఒయలుదేరి [illegible] పర్యటనము చేయును. వీరు పోవుస్థలములు — [illegible] [కాశ్మీ] లక్నో కాన్పూరు అలీగడ్, ఢిల్లీ [illegible] భూపాలు నాగపూరు

వనపర్తి సంస్థానములోని [illegible] అను గ్రామములోని చెరువు బాగా పెద్దది. అది ఇటీవల కట్టతెగి చెడిపోయియుండెను కోర్టువారు దానిని బాగుచేయుటకై ౧౩౦౦౦ రూపాయిల అనుజ్ఞ యిచ్చినారు

నవాబ్ కమాల్ యార్జంగుగారు బెంగుళూరుకు ౧౦ ఏప్రిల్ నాడు వెళ్లిరి.

సుంకముశాఖలో సిబ్బంది తగ్గింపు

నగరపు సుంకముశాఖలో ౧౩ ముస్లిం [illegible] వారల స్థలములు తగ్గింపబడనున్నవనియు ౧౩-౭-౪౫ నుండి అమలుపరుపబడునని యు తెలియుచున్నది ఇదివరకు మొగల్పురా తపాలాఫీసులలో సామానులపై సుంకము విధించుటకు నియోజింపబడిన సుంకపుశాఖ ఉద్యోగులు కూడా ౧౫-౭-౪౫ నుండి తీసివేయబడుదురని తెలియుచున్నది ఇప్పటి నుండి సదరు టపాల్ఖానాలోనే సుంకపు నిర్ణయము జరుగును.

స్థానిక పురపాలకసంఘములో నివసింపని వీధులకు, పాడలకు నామకరణము చేయు హక్కు శ్రీ మ. ఘ. వ. నిజాం ప్రభువుగారికి యున్నందున తత్సంబంధమగు సూత్రములో మార్పుగావింపవలెనని నొకసవరణ అంగీకరింపబడెను.

రై. ఆ. సర్. హైదర్ నవాజుజంగు గారును. సరోజినీ నాయుడుగారును హైద్రాబాదుకు వేంచేసియున్నారు

బాలభారతిగ్రంథాలయము (షంషాబాదులోనిది) వార్షికోత్సవము శ్రీయుత బూర్గుల రామకృష్ణారావుగారి యాజమాన్యమున ౧౭, ౧౫, ఏప్రిలు శుక్ర శనివారములు రెండు దినములు సాయంకాలములందు జరుగ నేర్పాటులు గావింపబడినవి షంషాబాదు గ్రంథాలయాధికారులు గస్తీ ౫౩ ప్రకారము తాలుక్దారుగారివద్దవ్యవహారము జరిపి సెలవుతీసికొని నారు. హైద్రాబాదు, సికింద్రాబాదు నగరములనుండి సోమనాథరావుగారు, శ్యామరావుగారు, నందగిరి వేంకటరావుగారు, భాస్కర్లభట్ల కృష్ణారావుగారు, మరియు మాడపాటి హనుమంతరావుగారు వారికార్యదర్శులగు మందుముల రామచంద్రరావుగారును సభనలంకరించి యుపన్యాసములు గావింతురని తెలియుచున్నది.

తిరుమలగిరి [సికింద్రాబాదువద్ద] లో నొక స్త్రీ పద్మాబాయి అనునది, పాపము, ఎండల కోర్వలేక వీధులలో తిరుగుచుండెనట ఆమె వెంట కొందరు కంటుకలుకూడా హాజరీలో నుండిరట. పోలీసులంపట్టుకొని కోర్టులో ౧ నెల శిక్ష యిప్పించినారు.

ములకపేటలో ఒక స్త్రీ యిక్కడ పోగొట్టుకొన్నది. దిలావర్ అలీ అనువాడు మూసమ్మ లచ్చా అను స్త్రీనద్దకుబోయి నీబిడ్డ యింటిలో నున్నదా, లేదా అనివిచారించగా, ఆమెకెందుకు కోసమువచ్చినదో రేయియే మెరటుగా జవాబిచ్చినదట వెంటనే అభిమానియైన దిలావర్ [illegible] రుఖలించి [illegible] ఆమె [illegible] సత్తావేసినాడట [illegible] లో దిలావరి నూరుదు జైలులో విచారణ జరుగుచున్నది

ఈనెలలో నగ

౧ ఖుర్దాదునాడు ములకపేటలోని [illegible] గోలాంచా [illegible] అనువాడు పొలిసెట్టిపాగరులో సగిలు ౩ గం౦ ౧౦ నిమిషముల కరకోటుమెడ [illegible] బయటకుపోయి [illegible] జేబులోనుండి [illegible] ఉండెను అడాడే [illegible] శ్రీను లెగరులవేళ [illegible] అనుమతి [illegible] మీరికి ఘటకముకు [illegible] లక్షలు లభించెను

ఉష్ణము

హైద్రాబాదు ౧౩౫-౭-౪౫ కాలమున ఎండవేడిమి ౧౦౦ డిగ్రీలు కలదు.

మోటారుకారుల నియమములకు ప్రభువుగారి అంగీకారము

నగరరక్షకశాఖవారిచే ప్రవేశపెట్టబడిన "మోటారుకారుల నియమము"ను ప్రభువుగారు మంజూరుచేసిరి. ౧౩౫౫ మరిడి హైద్రాబాదు రాజ్యములో అంతటను ఈనియమములు అనులాగునకి రాగలవని తెలియుచున్నది. ఇందు ప్రతిపిడు మోటారుకు లైసెన్సు తీసికొనుట ఆ సంబరముకూడా ప్రతిసంవత్సరము పర్చుటకు నిర్బంధింపబడినది

ప్రభువుగారి యౌదార్యము

శ్రీ. ఘ. వ. ప్రభువుగారు మహమ్మదుసాదిక్ హుసేనీ అనువారికి నెలకు మూడువేల రూపాయిలను, అబ్దుల్ రహీమానకు (ఢిల్లీవాస్తవ్యుడు) కు నెలకు మూడువందల రూపాయలను జీతము ఉచితముగా అనుగ్రహించిరి.

ఆర్యసమాజ వార్షికోత్సవము

ఇటీవల ౧౫నుండి ౧౮ ఏప్రిలు వరకు కోటి దీపతోటలో జరిగిన ఈయుత్సవసందర్భమున ౧౭ ఏప్రిలు నాడు సర్వమతసమావేశము జరిగినది అనాడు, హిందూ, ఖార్సీ, ఖారిస్తాని క్రైస్తవ. మహాతీనమరర్మ మతస్థులగువారు తమ తమ మతములగురించి ఉపన్యాసము లొసగిరి.

ఉద్యోగము పొడిగింపు

వైద్యశాఖ నాజిము నాయరుగారి ఉద్యోగము రెండువత్సరములకొరకును, నాయబునాజము కర్నలు అద్రసుగారికి ఒక సంవత్సరము వరకును, పొడిగించునట్లు శ్రీ. ఘ. వ. ప్రభువుగారు ఆజ్ఞాపించినారు. మొదట వారియుద్యోగముపనులు డాక్టరు హైదరలీఖానుగారికి బాగుగా నేర్పి, వారినాయుద్యోగమున కైసిద్ధపరుపు అజ్ఞ అయినది.

స్త్రీల వాగ్వాద సభ

౧౫ఖుర్దాదు ౧౩౫౪ఫ. నాడుసాయంత్రము హైదరాబాదు లేడీస్ అసోసియేషను క్లబ్బులో ఈసభజరిగినది "పిల్లలపైన తల్లిదండ్రులకంటె ఉపాధ్యాయుల పలుకుబడి ఎక్కువగా నుండును" అను విషయమున వాదవివాదము జరిగెను. కొందరు దీని నొప్పుకొనలేదు. ఒప్పుకొనినవారి సంఖ్యయే హెచ్చుగా నుండెను.

ఉద్యోగములు

[illegible] కార్యదర్శులు [illegible] మతరిక [illegible] నెలవుపై [illegible] ఆదేశము అక్షీసరకు [illegible] ఎమ్ ఎ ఎస్ [illegible] తాత్కాలికముగా [illegible] [illegible] ఉద్యోగాల [illegible] హెచ్చుపడినవి.

— [illegible] మహాసభ [illegible] మిస్టర్ మహమ్మదు [illegible] ఎమ్ ఎస్ [illegible] నుండి ఒక సంవత్సరము [illegible]

మహమ్మదు లు

[illegible] [illegible] [illegible] తెలియుచున్నది. [illegible] ప్రభువుగారి [illegible] [illegible]

యాదగిరి గుట్ట వార్తలు

(౹ లేఖ)

[illegible]

క్రొత్త ...

[illegible]

[illegible]

కందూరుజాతర

[illegible]

పేరుమార్పు

[illegible]

[illegible]

అ.సూ్వా.

* * *

[illegible]

మహబూబునగరము

[illegible]

హైదరాబాద కోఆపరేటివ్ ఇన్షూరెన్సు సొసైటి లిమిటెడ్

[illegible]



గోలకొండపత్రిక

ధాతు నామ సం॥ వైశాఖ శు॥ ౨

గురువారము

మహారాజా బహద్దరువారి ముల్కీ-భాషా ప్రేమ

మన రాష్ట్రములో హిందూ మహమ్మదీయుల ఏకమత్య స్థాపనము —— [illegible] —— [illegible] మహారాజా [illegible] [illegible]

[illegible]

విజయనగర షష్టిశతాబ్దోత్సవము

విజయనగర సామ్రాజ్యము (Empire) [illegible]

[illegible]

శ్రీ కృష్ణ భవ [illegible]

[illegible] కే. [illegible] కృష్ణయ్యరు, [illegible] [ఐక్య-ల్.]

విదేశములలో సంస్కృతము

[illegible]



గుంటూరుమండలాంధ్ర మహాసభ తెనాలి.

౧౨ వ పేజి తరువాయి

ముఖులు శ్రీయుతులు పాములపాటి వెంకటకృష్ణయ్య M. L. C., మాదవపెద్ది కాళిదాసపంతులు, వెలగపూడి సుబ్బారావు పంతులు బాపట్ల, కరణము రామస్వామి చౌదరి. సభ దిగ్విజయముగ జరిగినది. శ్రీ ఏ. అంజనేయులు పంతులుగారు [తెనాలి] అధ్యక్షులుగను, శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు మరి ముగ్గురు కార్యదర్శులుగను. ౨౫ సభ్యులతో స్థాయిసంఘము ఎన్నుకోబడెను. ఆంధ్ర జమీందారులలో ప్రజోద్యమములో ధారాళముగ పాల్గొనుచున్నవారిలో శ్రీ చల్లపల్లి రాజాగారు ముఖ్యులు.

లక్నో కాంగ్రెసు మహాసభ

౪౯ వ కాంగ్రెసు మహాసభ లక్నోలో ఏప్రిల్ ౧౨ వ తేది సాయంకాలము ౯ గంటలకు ప్రార్థనలతో ప్రారంభమయ్యెను. అధ్యక్షుడగు జవహర్లాలుగారు గాంధీమహాత్మునిచే, పండిత మాలవ్యా మున్నగు కాంగ్రెసు పెద్దలతో కలిసి ఊరేగింపుగా మంగళవాద్యములతో ప్రవేశించిరి. ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీప్రకాశగారు తమ ఉపన్యాసము చదివిన తర్వాత జవహర్లాలుగారు హిందీలో ౨½ గంటల సేపు ఉపన్యసించిరి. అధ్యక్షోపన్యాసము విని గాంధి తనబసకు వెళ్లెను. పిమ్మట ఆచార్య కృపాలిని (కాంగ్రెసు కార్యదర్శి) ప్రపంచములోని వివిధప్రాంతముల నుండి పలువురు అభిమానులంపిన సందేశముల జదివిరి. సందేశములంపినవారలలో రాస్ బిహారిబోస్, రాజామహేంద్రప్రతాప్, జపానులోని కొన్ని సంఘములు, ఫెన్నర్ బ్రాక్వే, జార్జిలాన్స్బరీ, రోమెయిన్ రోలెండు, సామ్రాజ్యతత్త్వప్రతిఘటన అంతర్జాతీయ సంఘము గలవు. పిమ్మట జైళ్ళలో మ్రగ్గుచున్న దేశభక్తులయెడ సానుభూతి తెలుపు తీర్మానము ప్రతిపాదించి సభ నాటికి చాలించబడెను.

మరునాడు సాయంత్రము ౫½ గంటలనుండి మహాసభప్రారంభమై రాత్రి ౧ గంటకు ముగిసెను. మొదట జలియన్ వాలా బాగ్ ఘోరములలో చంపబడిన నిరపరాధుల జ్ఞాపకార్థము అధ్యక్షుని సూచన ననుసరించి సభ్యులు లేచి ౨ నిమిషముల కాలము మౌనముతో నిలచిరి. జవహర్లాలుగారు సూచన చేయుచు ఈదేశముతో "ఈదేశమున ప్రజలు స్వాతంత్ర్య సంపాదనను గురించి ఆలోచించుటయే నేరముగ గణించబడుచున్నది" అని చెప్పిరి. పిమ్మట ప్రజలపౌరస్వత్వ హక్కుల నిరోధమును ఖండించు తీర్మానమును, కాంగ్రెసుస్థాయి సంఘమునకు విదేశాంగశాఖయుండవలెనను తీర్మానమును ప్రపంచ శాంతి మహాసభకు ఆమోదము తెలుపు తీర్మానము, యుద్ధములో భాగస్థులు కావలెనా యనుటకుముందు ఆలోచించు హక్కుగలదను తీర్మానము, అబిసీనియావాసుల సానుభూతి జూపు తీర్మానము అధ్యక్షునిచే ప్రతిపాదితములై ఆమోదించబడెను. పిమ్మట నూతన రాజ్యాంగనిరాకరణ—మంత్రిపదవుల సమస్యకు సంబంధించిన తీర్మానముపై దీర్ఘచర్చజరిగెను. విషయనిర్ణయసభలో నిరాకరించబడిన సోషలిస్టుల సవరణలు మరల ప్రతిపాదించబడి ఓడెను. సాంఘిక ప్రాతినిధ్య ప్రణాళికను స్పష్టముగా నిరాకరించవలెనను సవరణను మాళవ్యాగారు ప్రతిపాదించిరి అదియు ఓడెను. ఇట్లు ౭ గంటల చర్చ తర్వాత మూల తీర్మానము కార్యకారిణీ సంఘము చేతను, విషయనిర్ణయసంఘము చేతను ఆమోదించబడినదే గెల్చెను. విషయ నిర్ణయసభలో కమలాదేవిచే ప్రతిపాదితమై ఇప్పుడు శార్దూలసింగుచే ప్రతిపాదించబడిన సవరణ ౪౫౧—౨౫౦ ఓట్లవారలో ఓడెను. సంపూర్ణానందుగారి సవరణ ౪౮౫—౨౫౫ ఓట్లవారలో ఓడెను. కార్యకారిణీసంఘ తీర్మానము నెగ్గుటకు ఎక్కువగా ఆంధ్ర, బిహారు, గుజరాతు, తమిళనాడు ప్రతినిధులు తోడ్పడిరి. బెంగాలు, సంయుక్త రాష్ట్రీయ ప్రతినిధులు [illegible].

మూడవదినచర్య సాయంకాలము ౬ గంటలకు ప్రారంభమై ౧౫ తీర్మానముల నామోదించి రాత్రి ౨ గంటలకు ముగిసెను. విషయనిర్ణయసభలో ఆమోదించబడినట్లే, అన్ని తీర్మానములును. ఒకటితప్ప, మహాసభలోను ఆమోదించబడెను. సంస్థానముల విషయమై కొంచె మెక్కువ కాలము చర్చజరిగెను. కాంగ్రెసు స్థాయిసంఘపు ఎన్నికలకు ప్రొపోర్షనల్ రెప్రజెంటేషన్ ఉండకూడదని కార్యకారిణీసంఘ తీర్మానములోనుండెను. ఉండవలెనని కమలాదేవి సవరణ ప్రతిపాదించెను. మహాసభవారాసవరణ నామోదించిరి. తుదకు కృతజ్ఞతా వందన సమర్పణలతోను, జయజయ ధ్వానములతోను మహాసభ ముగిసెను.

న్యాయవాదులతరఫున

౧౩౪౬, ౧౩౪౭ ఫసలీల కొరకు శాసన సభా సభ్యుల ఎన్నికలు

గడచిన ఎన్నికలపరిమితి ఆబాన్ నెల ౧౩౪౫ ఫ. అంతముతో ముగిసినప్పుడు రాబోవు రెండుసంవత్సరములకొరకు ఇద్దరు న్యాయవాదుల ఎన్నిక జరుగుట అవసరమైయున్నది. ఇట్టి ఎన్నికలుకూడ ఆబాన్ నెల ౧౩౪౫ ఫ. ఆఖరువరకు జరుగును. ఈ ఎన్నికలకై క్రింద సంతకముచేసిన మేము

మౌల్వి అబ్దుల్లాపాషా, బి.ఏ.ఎల్ ఎల్.బి., హైకోర్టు వకీలు
పండిత వేంకట రంగారెడ్డి, హైకోర్టు వకీలుగారలు

తగినవారలని విశ్వసించుచున్నాము. కావున తమ అమూల్యమగు అభిప్రాయముల నొసంగి వారల నెన్నుకొని తమ సోదరబృందమునకును, దేశమునకును సేవకై వారల కవకాశము కలిగించుటకై న్యాయవాదసోదరులందరిని ప్రార్థించుచున్నాము.

౧. దివాన్ బహదూర్ ఎస్. అరవముదు అయ్యంగారు, ఎం.బి.ఈ., బి.ఏ. బి.ఎల్.
౨. మొహమ్మదు మొజాహిదుద్దీన్ అడ్వొకేట్
౩. గోపాలరావు బోరుగావ్కర్ అడ్వొకేట్
౪. కాశీనాథరావువైద్య, ఎం. ఏ, ఎల్. ఎల్. బి. అడ్వొకేట్
౫. అంబాదాసరావు అడ్వొకేట్
౬. మీర్ అహమద్ అలీఖాన్ అడ్వొకేట్
౭. రామచంద్రనాయక్, ఎం. ఏ., బ్యారిస్టర్ అట్ లా
౮. మొహమ్మద్ రఫీఉద్దీన్ జునేది అడ్వొకేట్
౯. మొహమ్మదు ఖలీలుజమాన్ సిద్దీఖి బ్యారిస్టర్ అట్ లా
౧౦. మహమూదుఅలీ చేలస్రాణీ అడ్వొకేట్
౧౧. శ్రీపతిరావు, బి. ఏ, ఎల్ ఎల్.బి. అడ్వొకేట్
౧౨. సయ్యదు నజీముల్ హసన్ రజ్వీ హైకోర్టువకీలు
౧౩. సయ్యదు సిరాజుల్ హసన్ తిర్మిజీ హైకోర్టు వకీలు
౧౪. ఎం.హనుమంతరావు హైకోర్టువకీలు
౧౫. రామాచారి
౧౬. ఎం.లక్ష్మీనరసయ్య
౧౭. బాలాప్రసాద్ హైకోర్టువకీలు
౧౮. గణపతిరావు దేశపాండ్యా ,,
౧౯. ఖాజీ ముహమ్మదు గయాజుద్దీన్ ,,
౨౦. అబ్దుల్ ఖవీ ,,
౨౧. మనోహర్ ప్రసాద్ బి ఏ.ఎల్.ఎల్.బి.
౨౨. దామోదర రెడ్డి బ్యారిస్టర్ అట్ లా
౨౩. గోవిందరావు నానల్ హైకోర్టువకీలు
౨౪. సయ్యదు [illegible] హసన్, ఎం. ఏ., ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు
౨౫. మీరు అక్బరుఅలీఖాన్ బి. ఏ. ఎల్ ఎల్.బి. బ్యారిస్టర్ అట్ లా
౨౬. బి. రామకృష్ణారావు బి. ఏ. ఎల్ ఎల్. బి. హైకోర్టువకీలు
౨౭. వినాయకరావు కొరట్కర్ బి. ఏ., బ్యారిస్టరు అట్ లా
౨౮. జనార్దనరావు హైకోర్టువకీలు
౨౯. గోవిందరావు గంగాఖేడ్కరు, బి.ఏ.ఎల్ ఎల్.బి. హైకోర్టువకీలు
౩౦. శ్రీనివాసరావుశర్మ బి. ఏ. బ్యారిస్టరు అట్ లా
౩౧. ప్రతాపరెడ్డి, బి. ఏ., బి. ఎల్. హైకోర్టువకీలు
౩౨. ఎం. రామచంద్రరావు ,,
౩౩. మొహమ్మదు [illegible] ,,
౩౪. [illegible] అలీ బి.ఏ.ఎల్ ఎల్.బి. హైకోర్టు వకీలు

భారతశౌర్యప్రపోషక ప్రతాపసేట్ గారి

భూరి విరాళము

౧౧ వ పేజీ తరువాయి.

ర్పాటు, ఆయుధములను వృద్ధి చేయుట. మంచి శస్త్రము నిచ్చుటతోనే తృప్తిపడి ఉండరాదు. దేశములోని మహాజనులనందరిని యుద్ధమున కనుకూలురను చేయుటకై నిరంతర ప్రచారము (Propaganda) చాల అవసరము. యుద్ధపరిపాలనకై కనరమైన రసాయన శాస్త్రములనన్నిటిని క్షుణ్ణముగ స్వాధీనము చేసికొనవలెను. అవసరములైన సహాయక సాధనములుండవలెను."

"అనగా రాబోయెడి యుద్ధములు కేవలము సైనిక సంగ్రామములే కాకుండ ఆర్థిక ప్రతిబంధక ప్రయోగములు కూడ గావచ్చును. కఠినాత్ములు, క్రూరస్వభావులు Soul and character of steel ఆధ్యాత్మికము పేరిట కుత్తని స్వభావము కలవారిని (ప్రేమా-హింసలను నమ్మకొనినవారిని) సర్వదా జయించుచుందురు. భవిష్యత్తులో కలము, కోడవలి కత్తి, సుత్తి—వీటిని అన్నింటిని సమకూర్చి యుద్ధమునకు దిగవలెను ముందుముందు సమరములు సైనిక దళములమధ్యకాని, జాతులమధ్యకాని మాత్రమే కాక వేదాంతములతోను, ఆర్థికనిరోధములతోను కూడ యుండగలవు.— యుద్ధ బాహ్యములోనున్న జాతుల హృదయాంతరాళములలో జరుగును. అత్మనుండియే మానవుని అలోచనలు, చేష్టలు, శౌర్యమును జనించుచున్నవి. ఆత్మ వలననే మనస్సును, హస్తములను కట్టుబాటులో నుంచుట, సాధన, అకాంక్షలు సాహసము, సిరికేరను ఏర్పడుచున్నది."

దేశరక్షణ ఎంతక్లిష్టమైన విషయమో, దానిని గురించి తీవ్రముగ నాలోచించుటకు హిందూప్రజ ఎందులకు ప్రయత్నింపదో గోచరముగనున్నది. సన్యాసి వానికి అనుదగ్గరనుండి ఎరువను సామెతగా నున్నది. హిందూమతమును మూలమునుండియు కదలించజాలదుయును. తరతరములనుండియు వచ్చుచున్న ప్రేమాహింసాత్మకమైన బౌద్ధ, గాంధీయ బోధల తుప్పు (చిలుము) ను కడిగివేయవలెను. అధునిక సంగ్రామపద్ధతుల నవలంబింపవలెను. భారతదేశ సంరక్షణకై క్రింది విషయములను గురించి జాగ్రత్తపడవలెను.

౧. మనము సంరక్షించుకొనవలసిన పశ్చిమోత్తర సరిహద్దులు.

౨. సరిహద్దులపొడుగునను, అవలను మనకెదురు నిలిచియున్న యిరుగు పొరుగుజాతులవారి స్వభావము, ప్రకృతి, వివిధ సాంప్రదాయములను తెలిసికొనవలెను.

౩. హిందువులయొక్కయు దేశములోని యిరుగుపొరుగువారలయొక్కయు సాంఘిక ప్రవృత్తిని, మతాచారములను యోచింపవలెను.

౪. రాకపోక మార్గము లెటులున్నవి తెలిసికొనవలెను

౫. భారతవర్షములోని యాంత్రిక, పారిశ్రామికాభివృద్ధి— దినిని బట్టియే ఆయుధనిర్మాణముండును.

౬. విశేషాలోకీయ శస్త్రాస్త్రములు, యుద్ధకళా నైపుణ్యము తెలిసికొనవలెను.

ఇండియాను సంరక్షించుకొనుటకు భూమి సముద్రముకూడకలదు. సముద్రము కరాచీనుండి చిటగాంగువరకు వ్యాపించియున్నది. మనమే స్వతంత్రజాతియై యుండినట్లయినచో మనమిప్పుడు ఉన్నంత కంటె అంతకన్న ఎక్కువ నౌకా దళమును తయారు చేసియుండుము. అత్యున్నతమైన బ్రిటిషు నౌకాదళము క్రింద యున్నారము గాన తాత్కాలికముగ నౌకాసమస్యనుగూర్చి అంతతొందరపడవలసినదేదని పదలిపెట్టెదము.

అపరిమితమైన బాధ్యత పశ్చిమోత్తర సరిహద్దురక్షణ. ఇదియే అతిముఖ్యమైనదని సైన్యాధికారులు చెప్పుచుండిరి

దేశ సంరక్షణ దృష్టితో సరిహద్దును రెండు విధములుగ విభజింపవచ్చును. ౧. ప్రాచ్య, ఈశాన్యదిశా-యిదికాశ్మీరములోని గిల్గిట్ వద్దనుండి ప్రారంభించి ఎగువ హిమాలయ పర్వతశ్రేణుల వెంట తూర్పుగ బ్రహ్మదేశము మూడువేల మైళ్ల దూరము వ్యాపించియున్నది. దానిలో ఉత్తర భాగము చాల ఎత్తైన కొండలతోను, మంచుగడ్డలతోను నిండియున్నది. కాన శత్రుబాధలేదనియే చెప్పవలయును. తూర్పున బర్మా పొలిమేర ౧౫౦౦ మైళ్లు పొడవునయున్నది. అందులో ౧౦౦౦ మైళ్లు చీనా—ఇండియా సరిహద్దు. ౧౨౫ మైళ్లు టాన్కింగ్ అనెడి ఫ్రెంచి వలసదేశము. మిగతది సయాం సరిహద్దు. చైనా ఎంతకాలమైతే అంతఃకలహములతో పూర్తిసంక్షోభమునందు యుండునో, ఎంతకాలమైతే జపానుకూడా స్వతంత్రరాష్ట్రముగ విజృంభించలేదో అంతకాలము చైనా సరిహద్దును గురించి మనకు భయము లేదు సరిహద్దులో నున్న జాతులు స్వతంత్రులై లొంగియుండువారే. కాన యీ పొలిమేరలను గురించి మనము పూర్తిగా ఉపేక్షించవచ్చును ౨. ఉత్తర, పశ్చిమోత్తర పొలిమేరకూడ గిల్గిట్ నుండి క్రిందికి దక్షిణముగను పశ్చిమముగను మాలకండ, ఖైబర్, సులేమాన్ పర్వతశ్రేణిమీదుగా మెక్రాన్ కొండల అంచుననుకొని కరాచీవరకు ౧౫౦౦ మైళ్లు వ్యాపించియున్నది. 3౪౯ పొడవుగల దురియొక్క పంక్తి పశ్చిమముగా క్వెట్టాసమీపమున నున్న "చమన్"నాడి ఆఫ్ఘనుని సానమునోక్క దక్షిణపొలిమేరనానుకొని యున్నది ఈ ఉత్తర పశ్చిమోత్తర సీమ ౫౦౧ మైళ్లు పొడవున మూడుభాగములుగనున్నది ఉత్తర సీమ పొలిమేర ఎత్తైన హిమాలయ పంక్తులనుండి సంవత్సరము పొడవున మంచుతో కప్పబడియుండుట చేత యీ ప్రాంతమునుండి అడ్డుపడి వచ్చుటకు శత్రుకోటికి అసాధ్యముగనుండును ఇటులనే దక్షిణపంక్తికూడ శత్రుసైన్యములకు అగోచరముగనుండును. ఈ ప్రాంతమున ఎత్తుపల్లములతో కొండగుట్టలు, నీరులేక నిర్జలమైన ప్రాంతము ఎడారియు గనుటచే అత్యుగ్రముగనుండును. కాని దీనిని పూర్తిగ నిర్లక్ష్యము చేయ వీలులేదు కారణమేమియనగా, తోలుకు అగబ్బుల యీమార్గమునగుండ నేకచ్చి భారతవర్షముపై ప్రథమమునా మ్కీయ దండయాత్ర సలిపెను మధ్యప్రాంతము రమారమి ౬౦౦ మైళ్లు ఖైబరు కనుమపైన ఖానోసునుండి దక్షిణమున పోగనాకరకనుయున్నది ఈ ప్రాంతమే చిరకాలమునుండి భయంకర ప్రదేశముగ పేర్నొకొనుచున్నది ఖైబరు, కుర్రం, టోచీ గోమాల్, బోలాన్ కనుమలు యిచ్చటనే కలవు అచట శత్రువులు అధిక సంఖ్యాకులుగ క్షేమముతో కొంత శిఖరముల పైభాగమునుండి సమయమును కనిపెట్టి మైదానములలోనికి ఉరికెదరు. మైదానములవారమైన మనము ఆ కొండజాతివారిని పట్టుకొనుట చాలకష్టము. ఇండియా మైదానములను (Plains) సింధునదిని సరిహద్దుగా తీసికొనవలెను. సింధునదికిని పశ్చిమ పర్వత పంక్తికిని మధ్యప్రకోష్ఠముగనున్న ప్రదేశము కలదు. ఖైబరునుండి రెండువందల మైళ్లు దిగువగా "శిబి"వరకు, పశ్చిమమున బెలూచిస్థానము—యీ మధ్యభాగము జాగ్రత్తగ కనిపెట్టుచుండవలెను. ఇండియా మైదానప్రదేశముల సంరక్షణ స్థిరముగనుండవలెనన్నచో యీ ప్రకోష్ఠ ప్రదేశము నాక్రమించి ఇండియా రాజ్యాంగములో కలిపివేయవలెను. అచటి జనుల నాగరకతను మార్చినను, వారి స్వభావములను వీక్షించినను, అచటి శీతోష్ణస్థితినిగాంచినను యిది సులువుగ సాధ్యమగునట్లు మా కోదు ఈ ప్రాంత నివాసులు పఠానులు వారు బహుపరాక్రమవంతులు, వారుమతోన్మత్తులు విద్యాగంధములేకపోవుట పూర్వాచారపరాయణత్వమువారి సహజలక్షణము. వారి సిగపులు ముల్లాలనబడెదరు. ముల్లాలపలుకుబడి అవరతమైనది. ఇతరప్రాంతీయులు ముల్లాలకు ప్రతికూలమైన ప్రచారము సమాజములలో చేయజాల్రు. ముల్లాలు పరిగానాలో నుంచి జైవముపేరుతో గట్టిగా ఒక మాటను చెప్పిన ఆదివారికి శాసనమే. కృష్ణులుగాగాని సుంపులుగాగాని పఠానులు. తమకుమవుతో ముల్లాల అజ్ఞలను ఒడలుమరచిన ఉద్రేకముతో శిరసావహించెదరు. వారు అతి తీక్ష్ణమైన మానసోద్రేకముతో స్వతంత్రులై యుండుటచేత వారికి దౌర్జన్య విజృంభణము తప్ప మరిగొంత శాసనము తెలియదు. వారు అతిగర్విష్ఠులు. ఆత్మవిశ్వాసము కలవారు మన బలాధిక్యలు, శ్రమసెహింపగలవారు. ఇరువదినాలుగు గంటలలో ౬౦ మైళ్లు కాలినడకను, ౧౫౦ మైళ్లు గుర్రముమీదను పోవుదురు, అల్పాహారముతో నుండగలరు. యుద్ధమునకు పోవునపుడు వారిభోజనసామగ్రి—బంగకిగుడ్డలో విపరీతమైన పట్టెడు చిరుతలు, ప్రయాణోదకము వారికి వృద్ధాప్యము లేదందురు. భూమండలములో వారికన్న కఠినశరీరులు లేరని చెప్పవచ్చును. వారు అటు ఆఫ్ఘనమీరునకుగాని యిటు బ్రిటిషు ప్రభుత్వమునకుగాని లొంగియుండక పోవుటచేత వారిది "ఎవరికిచెందని దేశము"అనబడుచున్నది. ఆకొండజాతి వానికిపవిత్రతయనునది లేదు-ఒక గులాబీ పుష్పము సెంతనుండి కోయుదుమో అంతసూక్ష్మముగ మనుజుని తలత్రుంచి వేయగలడు. అతని జీవయాత్ర దొంగతనము, దోపిడి. అతడునివసించుదేశము బహునిస్సారమైనది. అతనికి ఎట్టివిద్య నాగరికత లేకపోవుటచేత నాగరికతి మార్గములచే సంపాదించుమార్గముల నెరుగడు. అందుచేత భాగ్యవంతమునైన మైదాన ప్రదేశములకు తన అకలినితీర్చుకొనుటకై దోపిడినిమిత్తము వచ్చును వారిబలమునకు ప్రత్యక్షవిరుద్ధముగ హింసావులు బహుపెత్తనికరిరముతో లొంగిపడియుండెడి స్వభావముతోనున్నారు.వీరు "చేతితో తాకబడని మిల్లిన్స్ ఆహారము"ను చంచాలతో సున్నితముగ భుజించుచు, ప్రేమాహింసా వేదాంతగీతములను పాడుకొనుచు కాలక్షేపము చేయుచుందురు. వీరు యితరదేశీయులు దండయాత్రకు వచ్చినచో వారిని ప్రేమతో జయింప నుద్దేశింతురు ఇండియాప్రభుత్వపు విదేశాంగ కార్యగతృత్వమునుండి విరమించుచు శ్రీ గారు ౨౬-౧-౧౯౩౬ తేదీన ఒకసభలో నిట్లు చెప్పిరి "దీర్ఘమైన విదేశాంగ ఉద్యోగకాలములో ఒక ప్రాముఖ్యమైన విషయము నామనస్సులో నాటుకొనిపోయినది. ప్రకృతియు దేశములో సంపూర్ణ స్వాతంత్ర్యమొసాదము ౧ యుండినది, సింహము, మేకలు ఒకచోటనే నీరుత్రాగి పండుకొనియుండుటయు, శాంతిసంరంభము (కొగ్గాగు పేస్ట-అయు ధవిసర్జన రాజీ)నే కలిపుపెట్టినలిప్ప యితరప మతములలో తనకోరలను తీసుకయుండుటయు ఎంతఅసందర్భమో సంపూర్ణ స్వాతంత్ర్యము కూడ అట్టి హాస్యాస్పదమైనవిషయమే"

శ్రీ గారితో నెందరును ఏకీభవింపకపోవచ్చును. ఇచ్చట మేకపిల్ల అనబడువారెవ్వరు? నిస్సందేహముగ హిందువులే. హిందువులీవిధమైన ఖ్యాతిని ప్రపంచములో సంపాదించియుండిరి. ఇండియా సంరక్షణ సమస్య యంతయు యీకతైరలోనే యున్నది నేను [డాక్టరు మూంజే] ఒకప్పుడొక బ్రిటిషు కలనల్ తో మాట్లాడియుంటిని. అతడు పొలిమేరకొండదేశములో చాలకాలము పనిచేసి పఠానుభాషను నేర్చుకొనియుండెను. అతడిట్లనెను. "రాజపుత్రులు, సిక్కులు, మహారాష్ట్రులు దేశములోనున్నను పఠానులు హిందువులను వేరుగా నెరుగుదురు. వారిమన్నవబోయి వ్యాపారము చేయు హిందూవర్తకులను వారెరుగుదురు. సిక్కులన్న వారికి గౌరవమేకాని వారల్పసఖ్యాసులుకదా. రాజపుత్రుల నిదివరకు వీరోచించినవారే. మహారాష్ట్రులు తయారైనవారో యుద్ధవీరులని వారిభావము."

ఇట్లెందుకు కావలెను? బౌద్ధమతానంతరము చాతుర్వర్ణ్య విధానము చాల కఠినమైపోయి వివిధకులములమధ్య గోడలు కట్టివేయబడినవి.

మనువిట్లు చెప్పెను:—

శ్లో. శస్త్రం ద్విజాతిభిర్గ్రాహ్యం ధర్మోయత్రోపరుధ్యతే ద్విజాతీనాం చవర్ణానాం విప్లవే కాలకారితే॥

దానిభావము "ధర్మమునకు భంగము వచ్చినప్పుడు, విప్లవములు తటస్థించినపుడు అన్నివర్ణములవారు (ద్విజులనబడెడు వారుకూడ) కత్తి నిపట్టుట కర్హులైయున్నారు. కాని దురదృష్టమైన చాతుర్వర్ణ్యవిధానము పాడైపోయి గోడలుకట్టిన కులములుగానియారైరెండి. ఒక్క క్షత్రియుడు తప్ప మిగతవారందరును క్షాత్రసాహసముల నెరుగనివారైపోయిరి. వైశ్యుడు (బనియా) ఒక్కడే అంత పిరికిగ నేమెకపిల్లయనిటుల ఏల అయ్యెను? ఇతడు లక్షలు సంపాదించి ఎవరిలోను జగడములు లేకుండ శాంతజీవనము గడుపుచుండును. కలహమనిన అతనికి భయము. అందుచేత శత్రువు క్షత్రియుని కొట్టివేయుచు యితరులనుండి వేరుచేయును, తర్వాత వైశ్యునియొక్క కోశాగారమును దోచును. అంతటితో బ్రాహ్మణుడు జాగ్రత్తపడుట వివేకమని ఎంచు మా శత్రువులకు నమస్కారములతో స్తుతించుచూ [ఢిల్లీశ్వరోవా జగదీశ్వరోవా .. ..] పుట్టు బానిసవలె తనవిద్యను తెలివితేటలను తన పొట్టకూటికొరకును స్వప్రాణ సంరక్షణ కొరకును శత్రువునకు అప్పచెప్పును. తరతరములనుండి బానిసతనములోను సేవలోను కాలక్షేపము చేయుచున్న శూద్రుడు ఎవడును తనదేశమును జయించినవారికి లొంగియుండుటకన్న ఏమి చేయగలడు? సి. వి. వైద్య [చరిత్రకారుడు] ఇట్లు వ్రాసెను "వర్ణములు పాటుకొని పోవుటచేత ఇండియాలో నాటికి పదిమంది మాత్రమే యుద్ధము చేయుట కర్హులై యున్నారు. వంశాచారములవలనను, స్వభావము చేతను మిగత తొంబదిమంది యుద్ధమునకు పనికిరాక ఎగరు రాజ్యాధికారమునకు వచ్చిన వారి ప్రభుత్వమునకు జోహారుల నర్పించుచుందురు. కోట్లాది సంఖ్యయని గర్వించుచున్న హిందువులీవిధముగ నలిగిపోయి పరాధీనులైరి. హావెల్ చరిత్రకారుడిట్లు (A short history of India Page 129) వ్రాయుచున్నారు'—

"మహమ్మదు గోరీ అనేక విధముల చిత్రకళలను గాంచి ధ్వంసము చేసిన తర్వాత [౧౧౯౩ సం॥] ఎంతోశించిన వాడై గజ్నీ పట్టణము నకు పోవుచు కుతుబ్ ఉద్దీనును సేనానిగానుంచి పెడలెను. అమిగిలియున్న అల్పక సైనికులు హిందూ సైనికుల నోడించి కాశీ బ్రాహ్మణులను బీహారు బౌద్ధసన్యాసులను అవలీలగా లొంగదీసికొనిరి. వారి మత గ్రంథములను దగ్ధము చేసి, దేవళములను పాడుచేసి, లక్షలాది బ్రాహ్మణులను, బౌద్ధసన్యాసులను నరకివేసిరి." ఈవాక్యములు హిందువులకు శాశ్వతమైన హితబోధచేయుటలేదా? బ్రాహ్మణుడు మొదలు అస్పృశ్యుడనబడువానివరకు ప్రేమ అహింసలకు బదులు శారీరక పరిశ్రమ శస్త్రవిద్యలను బలవంతముగా ప్రోత్సాహము చేసినగాని హిందూజాతికి భవిష్యత్తు లేదని తెలిసికొనవలెను. లక్షాధికారియగు వైశ్యుడు నిజముగ బుద్ధిలరిగి సంకల్పించెనా ఒక రాత్రిములో తన (వైశ్య) సంఘమునుండి ఎందరినైనను వీరభటులను తయారు చేయించవచ్చును. ఈ విధముగ భారతశానని అన్నిప్రాంతములలోను ఇరువదియైదు సంవత్సరములు శస్త్రవిద్య నభివృద్ధిగావించినచో లక్షల వీరులను తయారు చేయగలము.అప్పుడు హిందూ బనియా [వైశ్య] యుండదుడు బ్రిటిషు బన్యాయువకునితో సమానుడై యుండగలడు.

గండమాలనుండి విముక్తి

నాయిద్దరు పిల్లలకు పెండలోగ్రస్తులుఅయి ఎన్నియౌషధములు ఇప్పించినను లాభము లేకపోయెను. చాలావిచారగ్రస్తుడనయి అఖిరకు పండితమనోహరలాల్ వాకేంలఖ్నౌవి. (చౌక మైదాను ఖాజా బారుమాకానుం) గారివద్ద ఔషధముఇప్పించగా పూర్తిగా నెమ్మదించినది. ఖరీదు రు ౪-౦-౦ లు

మిజాబుద్దీన్ సౌదాగర్
నేతంబజారు ౯ంబు

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

Vol. 10. | Thursday 23—4—1936 | No. 95

క్రొత్త కాంగ్రెసు మంత్రివర్గము

జైళ్లలోనున్న నాయకులు ఎన్నుకొనబడుట

ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్
సరిహద్దు గాంధి

పండిత జవహర్లాలు
(అధ్యక్షుడు)

బాబు రాజేంద్రప్రసాదు

వల్లభాయి పటేల్
బార్డోలీ సింహము

ఈదిగువ నుదహరింపబడిన ౧౪ మంది భారతకాంగ్రెసు కార్యసంఘ సభ్యులుగా అధ్యక్షుడగు పండిత జవహర్లాలు నెహ్రూగారు నియమించిరి.

1. మౌలానా అబుల్ కలాం అజాదుగారు,
2. బాబు రాజేంద్రప్రసాదుగారు,
3. సర్దారు వల్లభాయిపటేలుగారు,
4. ఖాన్ అబ్దుల్ గఫూరు ఖానుగారు,
5. సి. రాజగోపాలాచారిగారు,
6. సుభాష చంద్రబోసుగారు,
7. నరేంద్రదేవుగారు.
8. జయరాందాసు దౌలతరాంగారు.
9. ఎస్. డి. దేవుగారు,
10. జయప్రకాశ నారాయణగారు,
11. భూలాభాయి దేశాయిగారు,
12. అచ్యుత పట్వర్ధన్ గారు,
13. సేటుజమ్నాలాలుబజాజుగారు,
14. ఆచార్య కృపాలినీగారు.

వీరిలో ఖాను అబ్దుల్ గఫూరు ఖానుగారు చెరసాలలో నున్నందున వారికిబదులుగా డాక్టరు ఖాన్ సాహెబు ఎమ్. ఎల్. సి. గారు పనిచేసెదరు.

వీరిలో సి. రాజగోపాలాచారి, జయప్రకాశ నారాయణగారును ప్రస్తుత భారత కాంగ్రెసు సంఘసభ్యులు కారు కాని త్వరలో

సుభాసచంద్రబోసు
కాంగ్రెసులో వామపక్షమునకు అగ్రనాయకుడుగా
వచ్చి అరెస్టు చేయబడినవాడు

వీరాసంఘ సభ్యులయ్యెదరు.

వీరిలో సేటు జమ్నాలాలు బజాజుగారు కోశాధికారి.

ఆచార్యకృపాలినీగారు జనరలు సెక్రటరి. క్రొత్త కార్యసంఘ సభ యీనెల ౨౯వ తేది మధ్యాహ్నము ౩ గంటలకు వార్ధాలో జరుగును.

"ఇందు నియమింపబడిన కార్యసంఘసభ్యులలో పదవుల స్వీకరణమునకు అనుకూలురను ప్రతికూలురును గూడ నున్నారు. ప్రతికూలురుగా నున్నవారిలో సోషలిస్టులను మాత్రమే

భూలాభాయిదేశాయి
అసెంబ్లీలో కాంగ్రెసు పక్ష నాయకుడు

నెహ్రూగారు నియమించిరి గాని ,తక్కినవారి నెవ్వరిని నియమించలేదు ఇదు నియమింపబడినవారిలో సోషలిస్టులను శాసనసభలకు వెళ్లగోరువారును గూడ నున్నారు.

సుభాష బోసుగారిని నియమించుట

బెంగాలువారికి చిరకాలమునుండి యున్న కొరతను తొలగించుటకును దొరతనమువారికి ప్రత్యుత్తరము నిచ్చుటకును దేశీయులకు బోసుగారియందు సంపూర్ణవిశ్వాసము కలదని ప్రకటించుటకును నెహ్రూగారు బోసుగారినిగూడ కార్యసంఘ సభ్యునిగా నియమించిరి.

లక్నో కాంగ్రెసు మహాసభవారు పార్లమెంటరీబోర్డును రద్దుచేసిరి గాన శాసనసభలకు వెళ్లిగోరువారితో అధికముగ సంబంధములు కలిగియుండుటకే జవహరిలాలుగారు భూలాభాయి గారిని కార్యసంఘ సభ్యులనుగ నియమించిరి.

భారత సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సంఘము వారి ప్రకటన

"సోషలిస్టు పార్టీకి చేరినవారిని ముగ్గురిని జవహరిలాలుగారు భారత కాంగ్రెసు సంఘ సభ్యులుగా నుండవలెనని కోరిరి. నెహ్రూగారి ఆహ్వానము ప్రకారము కార్యసంఘ సభ్యులుగా పనిచేయుటకు సోషలిస్టు పార్టీ కార్య సంఘమువారు ఆచార్య నరేంద్రదేవు, జయప్రకాశ నారాయణ, అచ్యుత పట్వర్ధనుగార్లకు అనుమతినిచ్చిరి.

— —

గుంటూరుమండలాంధ్ర మహాసభ, తెనాలి.

(స్వకీయవిలేఖరి)

ముకాం తెనాలి: ఏప్రిల్ ౧౩

ద్వితీయ గుంటూరు మండలాంధ్ర మహాసభ తెనాలినగరమున నిన్న ఉదయం ౯ గం. లకు ఉన్నతపాఠశాలా భవనమున శ్రీవల్లపల్లి రాజా (కృష్ణా జిల్లాబోర్డు ప్రసిడెంటు) గారి అధ్యక్షత క్రింద జరిగినది. ఉదయముననే రాజాగారిని ఊరేగించిరి. మందుగా ఆంధ్ర ప్రముఖులు, దానిపైనుక [జెండుతో] అశ్వరథము మిక్కిలి ప్రకాశించుచుగా నుండెను. సభలో తెలుగు ప్రార్థన కాగానే శాసనసభ్యులును, ఆంధ్ర సంపాదకులును మహాశయులు శ్రీ పిల్లలమర్రి ఆంజనేయులు పంతులు గారు ఆహ్వానసంఘాధ్యక్షులుగా తమ ఉపన్యాసమును చదివిరి. అనంతరము పుష్పమాలాలంకృతులైనమీదట శ్రీ గాడిచర్లహరి సర్వోత్తమరావు పంతులుగారు సభా ప్రారంభము గావించిరి. వారి ఉపన్యాసము మిక్కిలి ఆకర్షణీయముగ నుండెను. భాషా ప్రయుక్తముగ చూచినచో ఆంధ్రదేశము విస్తీర్ణములో ప్రపంచములో పదునారవ రాష్ట్రమనియు, భాషాసంఖ్యలో చూచినచో ఆంధ్రము ప్రపంచములో పండ్రెండవభాష యనియు—అట్టి ఆంధ్రజాతి ప్రత్యేకరాష్ట్రమును సంపాదించలేకపోవుట చాల హాస్యాస్పదముగా నున్నదనిరి. మన మాతృభాషలో సామాన్య ప్రజాహృదయము నాకర్షింపలేకపోతిమి. ఆంధ్రములో సామాన్యప్రజను ఆకర్షించుయుక్తుల నలవరచుకొనినచో పరకీయభాగలన్నియు ఆంధ్రభాషముందు నిలువజాలవని తెలిపిరి. గ్రంథాలయ స్థాపనము ప్రతిగ్రామములోను విధిగా నేర్పడవలెననిరి పంచాయతీలు స్థాపింపవలెను. ఆంధ్రభాషాభివృద్ధికై యత్నములు కొనసాగను మాతృభాషాప్రబోధ మెంతత్వరముగా జరిగిన అంతశీఘ్రముగ ఆంధ్రజాతి వృద్ధిలోనికి వచ్చి సత్వరాంధ్రరాష్ట్రసిద్ధికలుగుననిరి.

జయధ్వానములు చెలరేగ వల్లపల్లిరాజాగారు తమఅధ్యక్షోపన్యాసమునుచదివిరి, మధ్యాహ్నం ౪ గం కు తిరిగి సభ ప్రారంభమైనది. ఆంధ్రమహాసభాకార్యదర్శి శ్రీసుపర్ల శ్రీరామనృసింహంగారు తీర్మానములు వివరింపమొదలిడిరి. కీ॥ శే॥ జార్జిచక్రవర్తి, కీ॥ శే॥ కమలా నెహ్రూగార్ల మరణమునకు చింతించుతీర్మానములు అంగీకరింపబడినవి. శ్రీఎడ్వర్డు చక్రవర్తి నూత్నసార్వభౌము డగుటయు శ్రీ ఈ రాఘవేంద్రరావుగారు [ఆంధ్రుడు] నాగపురములో మధ్యరాష్ట్రముల గవర్నరుగా నియమింపబడుటయు అభినందింపబడినవి. సత్వరాంధ్రరాష్ట్ర నిర్మాణము కావలెననియు పశ్చిమాంధ్రజిల్లాలను ఆంధ్రవిశ్వవిద్యాలయావరణలోనికి చేర్చుట నేరవేర్పించుటకు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును ఆంధ్రరాష్ట్ర ఉత్తరసరిహద్దులు. ఒరిస్సాలోనికి పోయినవి తిరిగిరప్పించవలెనువారికే బాబో్పు శాసనసభా ఎన్నికలలో తమ సమ్మతులనివ్వనియు, ఆంధ్రనిధి, వ్యాయామాభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వములో ఆంధ్రులకు సమాన ఉద్యోగము లిచ్చుట, ఒరిస్సాలో కలిసిన ఆంధ్రప్రాంతముల ప్రతినిధుల శ్రీగిడుగు రామమూర్తి పంతులుగారు వృద్ధులయ్యు ౫౦ సం॥ నుండి నివాసముగానున్న తమ స్వస్థలమగు పర్లాకిమిడినివీడి రాజమండ్రికి విచ్చేయుటయు నభినందించుట, మున్నగు తీర్మానము లంగీకరింపబడినవి.

పర్లాకిమిడినుండి ప్రత్యేకముగ దయచేసిన శ్రీయుత గండికోట సత్యనారాయణమూర్తి పంతులుగారు ఉత్తరసరిహద్దు సమస్యను గురించి తీవ్రధోరణి గంభీరోపన్యాసము నిచ్చియుండిరి. తీర్మానములలో ముఖ్యమైనవాటిలో మరి కొన్ని రేపు చూడుడు.

Printed and Published by B, Ramakrishna Peddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.